శంఖం ఆకారంలో పొప్పడి పండు

ఎల్కతుర్తి, అక్టోబర్ 8 : మండల కేంద్రానికి చెందిన మేడిపల్లి రాజు ఇంట్లోని పొప్పడి చెట్టుకు కాసిన పండు శంఖం ఆకారంలో ఉండి ప్రజలను ఆకర్షిస్తున్నది. పొప్పడి చెట్టుకు పదుల సంఖ్యలో పొప్పడి కాయలు కాసినప్పటికి ఒక కాయ మాత్రం అచ్చంగా శంఖం ఆకారంలో ఉండడం విశేషం.

దూరవిద్యా డిగ్రీ, పీజీలో రీ అడ్మిషన్‌కు అవకాశం

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 8 : కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్యా కేంద్రం అందిస్తున్న డిగ్రీ, పీజీ కోర్సుల్లో గతంలో ప్రవేశాలు పొంది మధ్యలో ఆపివేసిన విద్యార్థులకు రీఅడ్మిషన్ అవకాశం కల్పిస్తున్నట్లు దూరవిద్య సంచాలకులు ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం తెలిపారు. దూరవిద్యలో 2023-24 విద్యా సంవత్సరం నుంచి సెమిస్టర్ విధానం అమల్లోకి వచ్చిందని, గతంలో డిగ్రీ, పీజీలో ప్రవేశాలు పొందిన వారికి కోర్సులు పూర్తి చేయడానికి కాలవ్యవధి ఉన్నందున ఈ అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. సెమిస్టర్ విధానం మొదలైన తర్వాత ఒక సంవత్సరం వరకే ఇయర్‌వైజ్ పరీక్షలు రాసి కోర్సులు పూర్తి చేయాల్సి ఉంటుందని, డిగ్రీ 2013-14 నుంచి పీజీ 2018-19 నుంచి ప్రవేశాలు పొందిన అన్ని బ్యాచ్‌ల విద్యార్థులు ఈ నెల 30 వరకు రీఅడ్మిషన్ తీసుకోవడానికి అవకాశం ఉందన్నారు. రీ అడ్మిషన్ ఫీజు, కోర్సు ఫీజు చెల్లించాలన్నారు.

ఎల్ ఎల్ బీ పరీక్షలు వాయిదా

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 8 : ఈ నెల 16వ తేదీ నుంచి ప్రారంభం కావాల్సిన కాకతీయ యూనివర్సిటీ ఎల్ఎల్బీ(మూడు సంవత్సరాలు) రెండో సెమిస్టర్, ఎల్ఎల్బీ(ఐదు సంవత్సరాలు) రెండో, ఆరో సెమిస్టర్, ఎల్ఎల్ఎం రెండో సెమిస్టర్ పరీక్షలను టీజీపీఎస్సీ గ్రూప్-1 పరీక్షల నేపథ్యంలో వాయిదా వేస్తున్నట్లు పరీక్షల నియంత్రణాధికారి నరసింహాచారి, అదనపు పరీక్షల నియంత్రణాధికారి నాగరాజు తెలిపారు. ఈ పరీక్షలు ఎప్పుడు నిర్వహించేది తర్వాత వెల్లడిస్తామని పేర్కొన్నారు.

ప్రాథమిక ఆర్యోగ కేంద్రంలో కలెక్టర్ తనిఖీ

ధర్మసాగర్, అక్టోబర్ 8 : ధర్మసాగర్ పీహెచ్‌సీని కలెక్టర్ ప్రావీణ్య మంగళవారం తనిఖీ చేశారు. ఓపీ రికార్డులను పరిశీలించారు. గర్భిణులకు అందిస్తున్న సేవలపై డాక్టర్ గోపీనాథ్‌ను అడిగి తెలుసుకున్నారు. నెల పరీక్షలు, చిన్న పిల్లలకు టీకాలు, ల్యాబ్ ద్వారా ఏ రకమైన పరీక్షలు నిర్వహిస్తున్నారని అడిగారు. ఆయుష్ మందుల గదిని పరిశీలించారు. డీఎంహెచ్‌వో లలితాదేవి ఉన్నారు. అనంతరం మండల కేంద్రలోని గ్రంథాలయాన్ని పరిశీలించారు. డీఆర్డీఏ పీడీ శ్రీనివాస్, తహసీల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్‌కుమార్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

HOUSE FOR SALE

★కాకతీయ యూనివర్సిటీ దగ్గర్లో, Reliance Smart Pointకి సమీపంలో నెలకు 25K Rents వచ్చే North East Facingలో గల G+1 ఇల్లు (221 Sq.yds) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 8639002604.
NTW-326343

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331785-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

కలెక్టరేట్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

- ఆడిపాడిన అధికారులు, ఉద్యోగులు
- పాల్గొన్న ఎంపీ కడియం కావ్య

కలెక్టరేట్‌లో బతుకమ్మలను తీసుకొస్తున్న ఎంపీ కడియం కావ్య, కలెక్టర్ ప్రావీణ్య తదితరులు

కలెక్టరేట్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళా ఉద్యోగులు

హనుమకొండ, అక్టోబర్ 8 : హనుమకొండ కలెక్టరేట్ ప్రాంగణంలో మంగళవారం బతుకమ్మ సంబురాలు అత్యంత ఘనంగా జరిగాయి. జిల్లా టీఎన్జీవోస్, టీజీవోస్, ట్రెస్సా సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో రెవెన్యూ, వైద్య ఆరోగ్యశాఖ, ఐసీడీఎస్, పౌరసరఫరాలు, పంచాయతీ రాజ్, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, తదితర శాఖల మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. తీరొక్క పూలతో అందంగా పేర్చిన భారీ బతుకమ్మలు, కుటుంబ సభ్యులతో కలిసి కలెక్టరేట్ ప్రాంగణానికి చేరుకొని బతుకమ్మ పాటలకు కోలాటం వేస్తూ నృత్యాలతో సందడి చేశారు. కలెక్టర్ ప్రావీణ్య అధ్యక్షతన జరిగిన వేడుకలకు ముఖ్య అతిథిగా వరంగల్ ఎంపీ కడియం కావ్య హాజరయ్యారు. మహిళా ఉద్యోగులకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ కలెక్టరేట్‌లో పెద్ద ఎత్తున బతుకమ్మ సంబురాలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యేలకు జ్ఞాపికలను అందించి శాలువాలతో సన్మానించారు. ఉత్తమంగా నిలిచిన బతుకమ్మలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, జడ్పీ సీఈవో విద్యాలత, డీఆర్డీవో నాగ పద్మజ, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్, టీజీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగన్మోహన్ రావు, ట్రెస్సా జిల్లా అధ్యక్షుడు భాస్కర్, కార్పొరేటర్ ఏనుగుల మానస, టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి సోమయ్య, ట్రెజరర్ పనికెల రాజేశ్, పుల్లూరి వేణుగోపాల్, డాక్టర్ ప్రవీణ్‌కుమార్, రాజీవ్‌రాజ్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు దాస్యానాయక్, వివిధ శాఖల అధికారులు, మహిళా ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ సొసైటీలో..

హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ ప్రాంగణంలో మహిళా సిబ్బంది, సొసైటీ పాలకవర్గం బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు. సంస్థ చైర్మన్ డాక్టర్ పీ విజయచందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, పాలకవర్గ సభ్యులు పొట్ల పల్లి శ్రీనివాస్‌రావు, డాక్టర్ సీహెచ్ సంధ్యారాణి, చెన్నమనేని జయశ్రీ, చైర్మన్ సతీమణి సుధీష్ణ, రెడ్ క్రాస్ సిబ్బంది జీ సునీత, శిరీష, కరుణశ్రీ, స్వప్న, కల్పన, విజయ, సౌందర్య, కే స్వప్న, సమ్మక్క, సుజాత, లత పాల్గొన్నారు.

కాకతీయ యూనివర్సిటీలో..

హనుమకొండ చౌరస్తా : కేయూ విశ్వవిద్యాలయ బోధన, బోధనేతర మహిళా ఉద్యోగుల సారథ్యంలో పరిపాలనా భవన ప్రాంగణంలో బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. పాలక మండలి సభ్యురాలు రమ, సుకుమారి, అనితా రెడ్డి, సుజాత, శ్రీలతాదేవి, సృజన, కృష్ణవేణి, నర్మద, శ్రీలత, రమ, పద్మ, రజిత, విజయలక్ష్మి కోలాటాలతో బతుకమ్మ పాటలకు నృత్యాలు వేస్తూ సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పెరటి మల్లారెడ్డి, దూర విద్యా సంచాలకులు రామచంద్రం, మహిళా ఇంజినీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ భిక్షాలు, ఫైనాన్స్ ఆఫీసర్ తోట రాజయ్య, సహాయ రిజిస్ట్రార్‌లు లింగంపల్లి రాము, ప్రణయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఆర్టీసీలో..

వరంగల్ రీజియన్‌లోని 9 డిపోల మహిళా సిబ్బంది కలిసి బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆర్ఎం విజయభాను, డిప్యూటీ రీజినల్ మేనేజర్ భానుకిరణ్ ముఖ్యఅతిథులుగా పాల్గొని మహిళా సిబ్బందిని అభినందించారు. బతుకమ్మ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. వరంగల్-2 డిపో మేనేజర్ జ్యోత్స్న పాల్గొన్నారు.

పోలీసు కమిషనరేట్‌లో..

సుబేదారి : హనుమకొండలోని పోలీసు కమిషనరేట్‌లో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. సీపీ అంబర్ కిశోర్‌ఝా దంపతులు, మహిళా ఉద్యోగులు బతుకమ్మ సంబురాల్లో పాల్గొని ఆడి పాడారు.

ఎఫ్‌సీఐలో..

కాజీపేట : పట్టణంలోని ఎఫ్‌సీఐ కార్యాలయ ఆవరణలో మహిళా ఉద్యోగులు బతుకమ్మ ఆడారు. ఎఫ్‌సీఐ డివిజనల్ మేనేజర్ ప్రఖార్, మేనేజర్లు దివ్య, మాధవీలత, జ్యోత్స్న, సిబ్బంది సరిత, మనీషా పాల్గొన్నారు.

సుబేదారి : కమిషనరేట్‌లో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న సీపీ దంపతులు, మహిళా ఉద్యోగులు

హనుమకొండ చౌరస్తా : సంబురాల్లో పాల్గొన్న ఆర్టీసీ ఆర్ఎం, ఉద్యోగులు

కాజీపేట : ఎఫ్‌సీఐలో బతుకమ్మ ఆడుతున్న ఉద్యోగులు

హనుమకొండ : రెడ్‌క్రాస్ సొసైటీలో..

హనుమకొండ చౌరస్తా : కేయూలో బతుకమ్మ వేడుకలో మాట్లాడుతున్న రిజిస్ట్రార్ మల్లారెడ్డి

దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు

హసన్‌పర్తి, అక్టోబర్ 8 : దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదైంది. సీఐ చేరాలు కథనం ప్రకారం.. కేయూ సగరకాలనీకి చెందిన చిరుసాయి (32) వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అతడికి టీచర్స్ కాలనీకి చెందిన రంగరాజు సందీప్‌కుమార్(38)తో పరిచయం ఏర్పడింది. సందీప్‌కుమార్‌కు మండలంలోని దేవన్నపేటలో ఇంటి స్థలం ఉంది. అందులో ఇల్లు నిర్మించాలని అడిగాడు. దీంతో చిరుసాయి, సందీప్‌కుమార్ మధ్య పెద్ద మనుషులు సమక్షంలో రూ.52 లక్షలకు అగ్రిమెంట్ జరిగింది. సందీప్‌కుమార్ చెప్పిన విధంగా చిరుసాయి ఇల్లు కట్టాడు. సందీప్‌కుమార్ ఇంకా రూ.16లక్షలు చిరుసాయికి బాకీ ఉన్నాడు. ఆ డబ్బులను ఇవ్వమని సందీప్‌కుమార్‌ను అడుగగా గొడవపడుతూ దాటవేస్తూ వచ్చాడు. గత నెల 29న సందీప్‌కుమార్ చిరుసాయికి ఫోన్ చేసి ఇంటి వద్దకు వచ్చి మాట్లాడు.. లేదంటే డబ్బులు ఇవ్వనని చెప్పాడు. దీంతో చిరుసాయి సాయంత్రం అతడి ఇంటి వద్దకు వెళ్లాడు. కోపంతో ఉన్న సందీప్‌కుమార్ అతడిపై గడ్డపార, కర్రతో దాడి చేశాడు. బాధితుడు చిరుసాయి మంగళవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

అక్కంపేటలో ముగ్గురిపై..

ఆత్మకూరు : అక్కంపేట గ్రామానికి చెందిన పెండ్లి రవీందర్‌పై మంగళవారం దాడి చేసిన అదే గ్రామానికి చెందిన ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పరమేశ్వర్ తెలిపారు. రవీందర్ తనకు ఉన్న సిమెంట్ బ్రిక్స్ తయారీ స్థలం వద్దకు వెళ్లాడు. కాగా, పాత కక్ష్యలను దృష్టిలో పెట్టుకొని రేగుల రాజు రాయితో తలపై కొట్టాడు. అక్కడే ఉన్న రేగుల అనిల్, అమీర్‌పాషా కూడా దాడి చేసి చంపుతామంటూ తీవ్రంగా కొట్టారు. రవీందర్ భార్య జ్యోతి ఫిర్యాదు మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

నిజాయితీ చాటుకున్న కండక్టర్

బస్సులో మర్చిపోయిన బ్యాగు తిరిగి మహిళకు అప్పగింత

బాధితురాలకు బ్యాగ్‌ను అప్పగిస్తున్న డిపో మేనేజర్, బస్సు కండక్టర్

ఆత్మకూరు, అక్టోబర్ 8 : పరకాల డిపోలో కండక్టర్‌గా పని చేస్తున్న కోడెపాక సాంబయ్య తన నిజాయితీని చాటుకున్నాడు. నాగారం గ్రామానికి చెందిన బిల్లా రాజేశ్వరి మంగళవారం పరకాలలో బస్సు ఎక్కి నాగారంలో తన పిల్లలు సహా దిగిపోయింది. తన బ్యాగును మర్చిపోయింది. కండక్టర్ బస్సులో ఉన్న బ్యాగును గమనించి పరకాల డిపో మేనేజర్‌కు సమాచారం ఇచ్చాడు. అక్కడికి బాధితురాలిని పిలిపించి ఆ బ్యాగును అప్పజెప్పారు. ఆ బ్యాగులో రూ.30 వేలు, మూడు తులాల బంగారం, 20 తులాల వెండి, మొబైల్ ఫోన్ ఉందన్నారు. నిజాయితీగా వ్యవహరించిన కండక్టర్‌ను డిపో మేనేజర్ అభినందించారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

ఆత్మకూరు, అక్టోబర్ 8 : హౌసుబుజుర్గుకు చెందిన నీలం స్రవంతి (38) చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు ఎస్సై పరమేశ్వర్ తెలిపారు. గ్రామానికి చెందిన కుమార్ కటాక్షపురం చెరువు కింద ఎకరం పొలం కౌలుకు తీసుకుని వరి సాగు చేస్తున్నాడు. ఈ నెల 6న కుమార్ తన భార్యతో కలిసి ఎక్సెల్‌పై పొలం వద్దకు వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా కటాక్షపురం మత్తడి వద్ద గుంతల్లో బండి పడిపోయింది. దీంతో వీరికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ స్రవంతి మృతి చెందింది. ఆమె తల్లి కోడెపాక సౌందర్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

'డ్రంక్ అండ్ డ్రైవ్'లో పట్టుబడిన నలుగురికి సమాజ సేవ శిక్ష

కాజీపేట, అక్టోబర్ 8 : కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన నలుగురికి మంగళవారం న్యాయమూర్తి రెండు రోజుల సమాజ సేవ శిక్ష విధించారు. కాజీపేట ట్రాఫిక్ సీఐ నాగబాబు తెలిపిన వివరాల ప్రకారం.. మద్యం తాగి వాహనాలు నడుపుతూ ట్రాఫిక్ పోలీసులకు చిక్కిన లకావత్ చంప్లా, భూక్యా కొమురెల్లి, నాయిని నరేశ్, మర్రి చలపతిని కోర్టు కానిస్టేబుల్ కుమార్ రెండో తరగతి న్యాయమూర్తి విద్యాసాగర్‌రావు ఎదుట హాజరుపరిచారు. న్యాయమూర్తి వీరికి రెండు రోజులు సమాజ సేవ చేయాలని శిక్ష వేశారని వివరించారు.

బీసీ హక్కుల సాధనకు అధ్యాపకులు పాటుపడాలి

బీసీ పాలిటికల్ జేఏసీ చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్

మాట్లాడుతున్న సుందర్‌రాజ్ యాదవ్

హనుమకొండ, అక్టోబర్ 8 : బీసీ హక్కుల సాధనకు అధ్యాపకులంతా కలిసి రావాలని బీసీ జేఏసీ చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం హంటర్‌రోడ్‌లోని మాస్టర్జీ కళాశాలలో వేణుమాధవ్ అధ్యక్షతన నిర్వహించిన బీసీ అధ్యాపకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీసీ అధ్యాపకులకు అన్యాయం జరుగుతుందనే విషయాన్ని గుర్తు చేశారు. బీసీల ఐక్యత కోసం బీసీ జేఏసీను ఏర్పాటు చేసి, బీసీ అధ్యాపకుల సంఘం, వర్తక, విద్యార్థి, మహిళ, డాక్టర్లు, అడ్వకేట్ల సంఘం, వాకర్స్ అసోసియేషన్ ఇలా ప్రతి సంఘాన్ని ఇందులో భాగస్వామ్యం చేసే దిశగా ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే బీసీ లెక్చరర్స్ ఫోరమ్‌ను కూడా ఏర్పాటు చేయనున్నామన్నారు. గ్రేటర్ వరంగల్‌లో సుమారు 300వరకు కళాశాలలు ఉన్నాయని, అందులో 3వేల పైచిలుకు బీసీ అధ్యాపకులు పనిచేస్తున్నారని తెలిపారు. వారందరినీ సమన్వయం చేసి త్వరలో పెద్దఎత్తున సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ముఖ్యంగా ఈడబ్ల్యూఎస్ ద్వారా బీసీ విద్యార్థులు నష్టపోతున్నారన్నారు. ఇటీవల ప్రకటించిన డీఎస్సీ ఫలితాల్లో ఈడబ్ల్యూఎస్‌తో అనేకమంది బీసీ యువత ఉద్యోగావకాశాలను కోల్పోవాల్సి వచ్చిందనే విషయాన్ని గ్రామస్థాయిలో అవగాహన కల్పించేలా కృషి చేయాలని కోరారు. ప్రొఫెసర్ విజయ్ బాబు మాట్లాడుతూ.. తరగతి గదిలో చివరి ఐదు నిమిషాలు పిల్లలకి కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించాలని సూచించారు. టీజీపీఎల్ఏ రాష్ట్ర అధ్యక్షుడు, బీసీ రాష్ట్ర నాయకుడు పులి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. బీసీ నినాదాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలన్నారు. బీసీ రాష్ట్ర నాయకుడు తిరునహరి శేషు మాట్లాడుతూ.. అధ్యాపకులు బీసీ హక్కులను విద్యార్థులకు తెలియపరిచి సంఘటితం చేయాలన్నారు. ప్రొఫెసర్ గడ్డం భాస్కర్, బీసీ నాయకులు మోటె చిరంజీవి, తాడిశెట్టి క్రాంతి కుమార్, వీరస్వామి, చేరాల సూర్యనారాయణ, కృష్ణమూర్తి, సతీశ్, అనిల్, ప్రొఫెసర్ సాంబయ్య పాల్గొన్నారు.

సద్దుల బతుకమ్మకు ఏర్పాట్లు పూర్తి

ఒగ్లాపూర్‌లో బతుకమ్మ విగ్రహం

దామెర, అక్టోబర్ 8 : సద్దుల బతుకమ్మకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంపీవో రంగాచారి మంగళవారం తెలిపారు. పులుకుర్తిలోని రంగనాయకుల చెరువు, దామెరలోని గిద్దెచెరువు, కొగిల్వాయిలోని శనిగ చెరువు, ఊరుగొండలోని పెద్ద చెరువు, ఒగులాపురంలోని ఎస్సారెస్పీ కెనాల్ పక్కన ఉండే గుట్ట వద్ద సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ బతుకమ్మ ఆట స్థలాల్లో ఉన్న బతుకమ్మ విగ్రహాలకు రంగులు వేసి ముస్తాబు చేసినట్లు తెలిపారు. ఆటస్థలాల్లో విద్యుత్ దీపాలను అమర్చామని చెరువులు, కుంటల వద్దకు పిల్లలు పోకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలన్నారు.

పిల్లలను ప్రయోజకులుగా తీర్చిదిద్దాలి

కాజీపేట, అక్టోబర్ 8 : యువ వితంతువులు ఎన్ని సమస్యలు వచ్చినా ధైర్యంగా ఉంటూ పిల్లలను బాగా చదివించి సమర్థవంతులుగా తీర్చిదిద్దాలని జన వికాస అధ్యక్షుడు లార్డు మర్రెడ్డి అన్నారు. ఫాతిమానగర్‌లోని యువ వితంతువులకు సోఫార్ కెనడా దాతల సహకారంతో దసరా పండుగకు రూ.12 లక్షల విలువైన నిత్యావసర వస్తువులు, పిల్లలకు స్కూల్ బ్యాగులు, పుస్తకాలను మంగళవారం పంపిణీ చేశారు. వితంతువులు మనో ధైర్యంతో ఉండాలని, వారి పిల్లలు బాగా చదువుకుని ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. కార్యక్రమంలో మహిళా అభివృద్ధి పతకం ప్రోగ్రాం మేనేజర్ లత, కో ఆర్డినేటర్ జ్యోతి, ప్రాజెక్టు సిబ్బంది సుజాత, అమూల్య పాల్గొన్నారు.

వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

వరంగల్ : భవానీ మాత అలంకరణలో భద్రకాళీ అమ్మవారు

హనుమకొండ : కాత్యాయనీ అలంకరణలో పద్మాక్షి దేవి

ఐనవోలు: కాత్యాయనీ అలంకరణలో భ్రమరాంబిక

వరంగల్, అక్టోబర్ 8 : శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆరో రోజు నగరంలోని ప్రసిద్ధ భద్రకాళీ దేవాలయంలో భద్రకాళీ అమ్మవారు భవానీ మాతగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం గంధోత్సవం చేసి, సాయంత్రం సాలభంజిక వాహనంపై అమ్మవారిని ఊరేగించారు. అమ్మవారిని నగర మేయర్ గుండు సుధారాణి, యాదగిరిగుట్ట చైర్మన్ భాస్కరాయని నరసింహమూర్తి దర్శించుకున్నారు.

కాత్యాయనీ అలంకరణలో పద్మాక్షి

హనుమకొండ : హనుమద్గిరి పద్మాక్షి అమ్మవారు భక్తులకు కాత్యాయనిగా దర్శనమిచ్చారు. ఉదయం అర్చకులు నాగిళ్ల షణ్ముఖ పద్మనాభ అవధాని, నాగిళ్ల శంకర్ శర్మ ప్రత్యేక పూజలు చేశారు. కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, గాయత్రి గ్రానైట్ అధినేత వద్దిరాజు వెంకటేశ్వర్లు-ఉమా మహేశ్వరి దంపతులు పాల్గొన్నారు.

రుద్రేశ్వరీదేవికి లక్ష గాజుల పూజ

హనుమకొండ చౌరస్తా : చారిత్రక రుద్రేశ్వరాలయంలో రుద్రేశ్వరీదేవికి ఉపచారపూజలు శ్రీచక్రార్చన నిర్వహించి భవానీదేవిగా అలకరించి మహిళా భక్తులచే లక్షగాజుల పూజ నిర్వహించారు. అనంతరం భవానీదేవిని నెమలి వాహనంపై ఊరేగించారు. ఆలయ ప్రాంగణంలో మహాచండీయాగం, నిత్యాన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం ఎం పరమేశ్వర్ శిష్యబృందం భరతనాట్యం ప్రేక్షకులను అలరించింది. లక్ష గాజుల పూజా కార్యక్రమంలో ఎంపీ కడియం కావ్య పాల్గొన్నారు. వరంగల్ కోట, వేయిస్తంభాల దేవాలయం అభివృద్ధి కోసం కేంద్ర టూరిజం మంత్రి గజేంద్రసింగ్ శకావత్‌తో మాట్లాడి నిధులు వచ్చేలా చూస్తానన్నారు. కార్యక్రమంలో కోన శ్రీకర్, పులి రజినీకాంత్, పల్లం రమేశ్, పుష్పలత, దివ్య, రాధిక, స్వరూప, శివకన్య పాల్గొన్నారు.

కాత్యాయనీగా ఐనవోలు భ్రమరాంబిక

ఐనవోలు : ఐనవోలు భ్రమరాంబికాదేవి కాత్యాయనీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉప ప్రధాన అర్చకుడు పాతర్ల పాటి రవీందర్, వేదపండితుడు విక్రాంత్ వినయ్‌జోషి ఆధ్వర్యంలో ఉదయం నుంచి శ్రీలలిత ఖడ్గమాల అష్టోత్తర శతనామార్చన త్రిశతి శ్రీచక్రార్చన నిత్యాహ్నికం, మహా నైవేద్యం నిర్వహించారు. ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు, ముఖ్య అర్చకులు ఐనవోలు మధుకర్మ శర్మ, పాతర్లపాటి శ్రీనివాస్‌శర్మ, అర్చకులు మధుశర్మ, నరేశ్‌శర్మ, భానుప్రసాద్‌శర్మ, శ్రీనివాస్, దేవేందర్ పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న మార్నేని రవీందర్‌రావు, జంగా రాఘవరెడ్డి

మార్నేనిని అభినందించిన మంత్రి తుమ్మల

హనుమకొండ, అక్టోబర్ 8 : ఉమ్మడి వరంగల్ డీసీసీ బ్యాంక్ రూ.2వేల కోట్ల టర్నోవర్ సాధించినందుకు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావును అభినందించారు. మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రి అధ్యక్షతన వ్యవసాయ శాఖ అధికారులు, అనుబంధ చైర్మన్లు, బ్యాంక్ అధికారులతో రుణమాఫీపై నిర్వహించిన సమావేశంలో మార్నేనితో పాటు ఆయిల్ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి పాల్గొన్నారు.

చెరువులో చేప పిల్లలు వదులుతున్న ఎమ్మెల్యే నాగరాజు

మత్స్యకారుల సంక్షేమమే లక్ష్యం

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

హసన్‌పర్తి, అక్టోబర్ 8 : మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. హసన్‌పర్తి పెద్ద చెరువులో ఎమ్మెల్యే మత్స్యశాఖ అధికారి నాగలక్ష్మితో కలిసి మంగళవారం చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మత్స్యకారులు ఆర్థికంగా ఎదగడం కోసం ప్రభుత్వం 80వేల చేప పిల్లలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మొదటగా 40 వేల పిల్లలను చెరువులో వదిలినట్లు చెప్పారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 34 మంది సీఎంఆర్ఎఫ్ అబ్ధిదారులకు రూ.10.84లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ శివకుమార్, మత్స్యశాఖ సంఘం అధ్యక్షుడు శీలం పృథ్వీరాజ్, పిట్టల కుమారస్వామి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పోరెడ్డి మహేందర్‌రెడ్డి, 66 డివిజన్ అధ్యక్షుడు కనిపర్తి కిరణ్, బ్లాక్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు తంగెళ్లపల్లి తిరుపతి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వీసం సురేందర్‌రెడ్డి, నర్సింహరాములు, శ్రీను, పాల్గొన్నారు.

రక్షణ కిట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెలే రేవూరి, ఎంపీ కావ్య

కులవృత్తుల ప్రోత్సాహానికి కట్టుబడి ఉన్నాం

ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

ఆత్మకూరు, అక్టోబర్ 8 : రాష్ట్రంలో కుల వృత్తుల ప్రోత్సాహానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, కల్లుగీత కార్మికుల